క్లుప్తంగా

2న విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : ఉమ్మడి నేరేడుచర్ల విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలను ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించనున్నట్లు మట్టపల్లి విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య తెలిపారు. మంగళవారం నేరేడుచర్లలోని ఆ సంఘం భవనంలో ఎన్నికల వాల్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. సమావేశంలో మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, ఎన్నికల పరిశీలకులు సూరోజు సీతారాములు, కొత్తూరి వెంకటశ్వర్లు, తునికిపాటి జగన్నాధాచారి, లంకెలపల్లి శంకరాచారి, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, లింగాచారి, జానకిరామాచారి, బ్రహ్మాచారి, వెంకటాచారి, తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న కోదాడ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జిలానీ

చిలుకూరు : ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోదాడ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జిలానీ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మంగళవారం చిలుకూరు గ్రంథాలయం ఆవరణంలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి డ్రైవర్ లైసెన్స్, వాహనానికి బీమా కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిపై ఫిర్యాదు

మునగాల : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య కోరారు. ఈమేరకు మంగళవారం ఆ సంఘం నాయకులతో కలిసి మునగాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం కనకయ్య మాట్లాడుతూ.. మంద కృష్ణను దాడి చేసి చంపుతామని బెదిరించిన రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, వీహెచ్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, మొలుగూరి వెంకటేశ్వర్లు, పెద్ద కనకయ్య, శ్రీకాంత్, ప్రదీప్, ముత్తయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్కే యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు అనుమతించాలని మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వైద్యాధికారి నరేష్‌కు ఆశా వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఉమ, మణెమ్మ, స్వర్ణకుమారి, సరిత, నాగమణి, గువ్వమ్మ, భవాని, సునీత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో అభివృద్ధి



శంకుస్థాపన చేస్తున్న కాలె సామియేలు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామ పరిధిలో మంగళవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.8లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కాలె సామియేలు శంకుస్థాపన చేశారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి, గ్రామపెద్దలు ఉప్పల ఇంద్రారెడ్డి, సైదులు, రాంబాబు, కోటేష్, నాగుల్‌పాషా, గోదాటి వెంకన్న, చేగొండి శ్రీనివాస్, యూసఫ్‌పాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని వినతి

మునగాల : మండలంలోని నేలమర్రి గ్రామానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పలువురు గ్రామస్తులు కోరారు. ఈమేరకు మంగళవారం మునగాల ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి ఇంతవరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు రిజర్వ్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వరాజ్యం, రాందాసు, పాండు, వెంకన్న, రమేష్, సురేందర్, హరీష్, ప్రసాద్, రాములు, లక్ష్మి, సుధాకర్, ఉదయ్, సంతోష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై గ్రామ సభలు

- గ్రామ, వార్డు సభలు ప్రారంభం
- జాబితాలో తమ పేర్లు లేవని అధికారులతో లబ్ధిదారుల వాగ్వాదం
- మరోసారి దరఖాస్తుల అందజేత



అనంతగిరి : ఖానాపురంలో అధికారులతో వాగ్వాదానికి దిగిన ప్రజలు



కోదాడరూరల్ : కాపుగల్లులో సభ వద్ద నుంచి గ్రామస్తులను వెనక్కి పంపిస్తున్న పోలీసులు

మోతె : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని సూర్యాపేట జెడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. మంగళవారం మోతె మండల కేంద్రంతో పాటు సిరికొండ, నామవరం గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల వంటి పథకాల లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలలో ప్రజలకు చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారు తిరిగి గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్, ఎంపీడీఓ ఆంజనేయులు, తహసీల్దార్ సంఘమిత్ర, ఏఓ అరుణ, ఎంఈఓ గోపాల్‌రావు, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక : ఆర్డీఓ

మునగాల : రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డుల పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం మండలంలోని నారాయణగూడెంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాగా, నారాయణగూడెంలోని అర్హుల జాబితాలో నాలుగు పథకాలకు అనర్హులే ఎక్కువగా ఉన్నారని, అర్హుల పేర్లు లేవని పలువురు అధికారులతో వాగ్వాదానికి దిగారు. మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ గ్రామస్తులకు నచ్చచెప్పి పరిస్థితిని చక్కదిద్దారు. ఆకుపాముల, నేలమర్రి, విజయరాఘవపురం, కోదండరామాపురం, ఈదులవాగుతండా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలలో దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ వి.ఆంజనేయులు తెలిపారు. మండల ప్రత్యేక అధికారి బి.శిరీష, మండల వ్యవసాయాధికారి బి.రాజు, ఏపీఓ శైలజ, కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు

కోదాడ : అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని 4వ వార్డులో జరిగిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల మాట్లాడుతూ అర్హత లేని వారిని జాబితా నుంచి తొలగించాలని కోరారు. మంగళవారం పట్టణ పరిధిలోని 01,02, 30, 04, 13, 14, 07, 08, 09 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అధ్యక్షతన జరిగిన సభలో వార్డు ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీశాఖ అధికారి పి.సతీష్ కుమార్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని రామాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, వల్లాపురం, సిరిపురం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాల కోసం జాబితాలో పేర్లు లేని అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఇమామ్, వ్యవసాయాధికారి దేవప్రసాద్, ఎంపీఓ విజయలక్ష్మి, ఆర్ఐ గోపాలకృష్ణ, గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : సంక్షేమ పథకాలకు అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పిండిప్రోలు లావణ్య తెలిపారు. మంగళవారం మండలంలోని అమరవరంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. జాబితాలో పేర్లు నమోదు కాని వారు మండల పరిషత్ కార్యాలయంలోని సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ సూర్యనారాయణ, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల పట్టణం, మండలంలో..

నేరేడుచర్ల : పట్టణంలోని 1, 2, 3 వార్డుల్లో, మండలంలోని దిర్శించర్ల, దాచారం, పత్తేపురం, పెంచికల్ దిన్నె గ్రామాల్లో మంగళవారం గ్రామ, వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులకు అర్హుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. దిర్శించర్లలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకున్నారు. ఆయా గ్రామ సభల్లో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నాగయ్య, సరిత, లలిత, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, సోమప్ప ఆలయం చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, తహసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి జావేద్, ఎంపీఓ హరిసింగ్, ఎస్ఐ రవీందర్ ఏపీఎం శేఖర్, చంద్రమ్మ, కార్యదర్శులు రమాదేవి, వెంకట్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలకు దరఖాస్తుల వెల్లువ

పాలకవీడు : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు జాబితాలో పేర్లు రాని వారు గ్రామసభల్లో భారీ సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ కమలాకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని 12 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. జాన్‌పహాడ్‌లో నిర్వహించిన గ్రామ సభలో తహసీల్దార్ మాట్లాడారు. అర్హుల తుది జాబితాను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పంచాయితీరాజ్, సివిల్‌సప్లై, వ్యవసాయశాఖల అధికారులు పాల్గొన్నారు.

రసాభాసాగా గ్రామ సభలు

కోదాడరూరల్ : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితాపై కోదాడ మండలంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు రసాభాసాగా మారాయి. గుడిబండ, కాపుల్లు, అల్వాలపురం, అడ్లూరులో జరిగిన గ్రామ సభల్లో రైతు భరోసా మినహాయిస్తే మిగిలిన మూడు పథకాల జాబితాలపై ప్రజలు అధికారులను నిలదీశారు. రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనేక మంది అర్హుల పేర్లు లేకపోవడంతో ఆ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. గుడిబండలో 161 మంది లబ్ధిదారులు ఉన్న రేషన్ కార్డుల జాబితాలో 40 వరకు ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగుల తల్లిదండ్రులు, రిటైర్డ్ ఉద్యోగులు, భూసాముల పేర్లు ఉన్నాయని ప్రజలు సభ దృష్టికి తీసుకెళ్లారు. అల్వాలపురంలో ఆత్మీయ భరోసా జాబితాలో 60 మందిలో బీసీలలో ముగ్గురినే ఎంపిక చేశారని తెలిపారు. అడ్లూరు, కాపుగల్లులో కూడా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తమ పేర్లు లేవని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. కాగా, ఆయా సభల్లో పాల్గొన్న అధికారులు అర్హత కలిగి జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతో పలువురు తిరిగి దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం నెలకొనకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తహసీల్దార్ వాజీద్‌అలీ, ఎంపీడీఓ రాంచందర్‌రావు, ఎంపీఓ పాండురంగన్న, ఏఓ రజిని, ఏపీఓ శానియా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు ఓ.శ్రీనివాసరెడ్డి, సూర్యం, సతీష్ పాల్గొన్నారు.



మోతె : సిరికొండలో గ్రామ సభలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ అప్పారావు



కోదాడ : సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

అధికారులను నిలదీసిన గ్రామస్తులు

అనంతగిరి : మండలంలోని అనంతగిరి, త్రిపురవరం, ఖానాపురం, వెంకట్రాంపురం, పాతగోల్‌తండా గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు రసాభసాగా మారాయి. పథకాలకు సంబంధించిన జాబితాల్లో లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. కాగా, పథకాలకు ధనవంతుల కుటుంబాల వారినే ఎంపిక చేశారని, తమ లాంటి పేదలను ఎందుకు ఎంపిక చేయలేదని పలువురు అధికారులకు నిలదీసి ఆందోళన వ్యక్తం చేశారు. సభలలో తహసీల్దార్ కె.హిమబిందు, ఎంపీడీఓ ఎస్‌కె.సుశ్మ, వ్యవసాయాధికారి అందె సతీష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో వాగ్వాదం

చిలుకూరు : మండలంలోని కొమ్ముబండతండా, జెర్రిపోతులగూడెం, ఆచార్యులగూడెం, బేతవోలు, చిలుకూరు, రామాపురం, ఆర్లెగూడెం, సీత్లాతండా, నారాయణపురం, జానకీనగర్ గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామ సభల్లో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు జాబితా చదివి వినిపించారు. కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్ల కోసం జాబితాలో పేరు లేని అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రామాపురంలో రేషన్‌కార్డుల జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయని, అర్హులవి లేవని పలువురు అధికారులతో వాగ్వాదానికి దిగారు. గ్రామ సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాంబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ ధృవకుమార్, డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జగదీష్, వ్యవసాయాధికారి శ్రీధర్, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, శ్వేత, ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష, గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

హుజూర్‌నగర్ : అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి వారు పాల్గొని పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇతర సంక్షేమ పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 21 నుంచి 24 వరకు అందుబాటులో లేని వారి కోసం మున్సిపాలిటీలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం వార్డు సభలలో ప్రజల నుండి దధరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాలలో ఎస్ఐ ముత్తయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వ్యవసాయ, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మఠంపల్లి : మండలంలోని అల్లీపురం, కొత్తదోనబండతండా, తుమ్మలతండా, భీమ్లాతండా, కాల్వపల్లి తండా, లాలితండా, అవిరేణికుంటతండా, దోనబండతండాలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. పథకాలకు అర్హుల జాబితాలను గ్రామసభలో చదివి వినిపించారు. అదేవిధంగా ఆయా పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ మంగా, ఎంపీడీఓ శ్రీనివాస్, అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో అర్హులను గుర్తించాలి

గరిడేపల్లి : అధికారులు సమన్వయంతో నాలుగు పథకాలకు అర్హులను గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ప్రసాద్ అన్నారు. మండలంలోని గరిడేపల్లి, గడ్డిపల్లి, కీతవారిగూడెం, సర్వారం, గానుగబండ, కట్టవారిగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లో అధికారులు మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డిపల్లి గ్రామ సభలో ఆయన మాట్లాడారు. కాగా, సర్వారంలో జరిగిన గ్రామ సభలో అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని బుడిగ రమేష్ అధికారులను నిలదీశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, త్రిపురం అంజన్‌రెడ్డి, తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ సరోజ, మండల విద్యాధికారి చత్రునాయక్, పీఆర్ ఏఈ కళ్యాణ్, ఏఓ ప్రీతమ్‌కుమార్, పంచాయతీ సెక్రటరీలు నాగేశ్వరరావు, సాయిబాబా, నాగరాజు, సతీష్, బాలాజీ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు మండలంలో..

మేళ్లచెరువు : రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపికపై మండలంలోని కందిబండ, వేపలమాధవరం, నల్లబండగూడెం, మంగళకుంటతండా గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. కాగా, నల్లబండ గూడెంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం జాబితాలో కూలీ పనులు చేసుకునే వారి పేర్లు రాలేదని, ప్రతి పథకానికి అసలైన అర్హులను ఎంపిక చేయలేదని ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. జాబితాలో పేర్లు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ అస్గర్‌అలీ, ఎస్ఐ పరమేష్, ఏఓ పద్మ, ఏపీఓ శైలజ, ఎంపీఓ ఫరీద్, ఏఈ గోపి, ప్రజలు పాల్గొన్నారు.



నడిగూడెం : రామాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్



మేళ్లచెరువు : నల్లబండగూడెంలో అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు



కోదాడరూరల్ : గుడిబండలో గ్రామ సభకు హాజరైన ప్రజలు



హుజూర్‌నగర్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కమిషనర్

ఒత్తిడిని జయించేందుకు క్రీడలు దోహదం



కోదాడరూరల్ : చెస్ ఆడుతున్న న్యాయవాదులు



హుజూర్‌నగర్ : క్యారమ్ పోటీలను ప్రారంభిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

కోదాడరూరల్ : ఒత్తిడిని జయించేందుకు క్రీడలు దోహదపడతాయని కోదాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో గణతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఐక్యతను, సోదర భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, సీహెచ్. రాంరెడ్డి, గట్ల నరసింహారావు, సిలివేరు వెంకటేశ్వర్లు, హేమలత, దుర్గ, శ్రీధర్, కృష్ణయ్య, రియాజ్, కోదండపాణి, మల్లికార్జున్‌రావు తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

హుజూర్‌నగర్ : క్రీడలతో మానసిక ఉల్లాసం పొందవచ్చని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక హాల్‌లో నిర్వహిస్తున్న ఆటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం న్యాయవాదులు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, క్రీడల కార్యదర్శి గుగులోతు వెంకటేష్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, రవికుమార్, ఎంఎస్ రాఘవరావు, ఎం.అంజయ్య, ప్రదీప్తి, సంధ్య, రమణారెడ్డి, నాగేశ్ రాథోడ్, మోహన్, నరేష్, నరసింహారావు, వీజీకే మూర్తి, సురేష్, పాలేటి శ్రీనివాసరావు, బాలాజీ, వెంకయ్య, సత్యనారాయణ, రాముడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో బస్సు కండక్టర్ మృతి

మేళ్లచెరువు : బ్రెయిన్ స్ట్రోక్‌తో కోదాడ ఆర్టీసీ డిపో బస్సు కండక్టర్ పెదపంగు కనకమ్మ (48) మృతి చెందింది. మృతురాలి కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు.. మేళ్లచెరువు మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో గల కాలనీలో నివాసముంటున్న పెదపంగు కనకమ్మ కోదాడ ఆర్టీసీ డిపో బస్సు కండక్టర్‌గా పనిచేస్తోంది. ఆమె భర్త మైహోం సిమెంట్ పరిశ్రమలో మెకానికల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. కాగా, కనకమ్మ సోమవారం రాత్రి డ్యూటీ నుంచి ఇంటికి వచ్చి తలనొప్పి వస్తుందని పడుకొని బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మంగళవారం స్వగ్రామం నేరేడుచర్ల మండలం సోమవరంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం చివరి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీకి గత ప్రభుత్వంలో మంజూరైన రూ.15 కోట్ల నిధులు రాకపోవడంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో విడుదలైన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణంలో రూ.1.50 కోట్లతో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, తాళ్లూరి సాయి, కొదమగుండ్ల సరిత, బాణోతు లలిత, నూకల సుగుణమ్మ, వేమూరి నాగవేణి, సులోచన, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని జువారి సిమెంట్ పరిశ్రమ ప్రతినిధులు పద్మాసింగ్ పాటిల్, లుగేంద్ర పిళ్లై ఆకాంక్షించారు. మంగళవారం చింతలపాలెం మండలం దొండపాడు పరిధిలోని వెంకట నరసింమాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జువారి సిమెంట్స్ తరపున రూ.10 వేల విలువ గల ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞానయాత్రకు విద్యార్థులు

చిలుకూరు : మండలంలోని బేతవోలులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా మంగళవారం వరంగల్ జిల్లాలోని సమ్మక్క, సారక్క గద్దెలు, రామప్ప దేవాలయం తదితర ప్రాంతాలను సందర్శించారు. ఎంఈఓ గురవయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సారక్క గద్దె వద్ద విద్యార్థులతో ఎంఈఓ, ఉపాధ్యాయులు

'రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోవచ్చు

నేరేడుచర్ల : 2024 డిసెంబర్ 31వ తేదీ లోపు నూతనంగా భూ పట్టాలు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి జావేద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌లతో దరఖాస్తు ఫారాన్ని నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ఖాతా నంబర్ల మార్పునకు ఈనెల 24వ తేదీ వరకు దరఖాస్తులు ఇవ్వాలన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

కోదాడరూరల్ : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోదాడ పీఏసీఎస్‌కు నాలుగో విడత రుణమాఫీ నిధులు విడుదల కావడం పట్ల మంగళవారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేషన్ కార్డులు లేక, పలు కారణాలతో ఇంతకుముందు రుణమాఫీ కాని 154 మంది రైతులకు రూ.92,0800 నిధులు జమ అయినట్లు ఆయన తెలిపారు.

శ్రీనగర్‌కాలనీ ఆర్చీ నిర్మాణానికి శంకుస్థాపన



ఆర్చీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

హుజూర్‌నగర్ : పట్టణంలోని 19 వార్డులో సుమారు రూ.8 లక్షల వ్యయంతో చేపట్టిన శ్రీనగర్ కాలనీ ఆర్చీ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దాతల సహకారంతో ఆర్చీ నిర్మించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు ఆట్లూరి మంజుల హరిబాబు, శ్రావణ్ కుమార్, గురవయ్య, విజయ, రాజా, సౌజన్య, ఫణికుమారి, జె.వీరయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శీను, యడ్ల విజయ్, అజీజ్‌పాషా, డాక్టర్ మనోహర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

హుజూర్‌నగర్ : రైస్ మిల్లు యాజమాన్యాలు కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మేకల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో పార్‌బాయిల్డ్ రైస్ మిల్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసియేషన్ వారికి వేతన ఒప్పంద సవరణకు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. హమాలీల వేతన సవరణ గత నవంబర్ చివరినాటికే పూర్తయిందని, డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి నూతన ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి నరసింహారావు, మాజీ అధ్యక్షులు గెల్లి అప్పారావు, గజ్జి ప్రభాకర్, వెంకట్‌నారాయణ, అనిల్, కోటేశ్వరరావు, కార్మిక సంఘం నాయకులు కాకి అజయ్, గురవయ్య, చిన్న నాగేశ్వరరావు, రాజు, పటేల్, ముఖేష్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకూ రైతు భరోసా ఇవ్వాలి

మునగాల : సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకం అమలు చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ సైదా కోరారు. మంగళవారం మునగాలలోని సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ సభల్లో కౌలురైతులను గుర్తించి రైతు భరోసా పథకానికి అర్హులుగా చేర్చాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

క్యాట్‌లో విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్)లో ప్రతిభ కనబరిచి నగదు, బహుమతులు పొందారని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. విద్యార్థులను మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో అభినందించారు.

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీని మండల విద్యా శాఖాధికారి పుట్లూరు సత్యనారాయణరెడ్డి, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, బాలు, ఆర్.శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి, రమావత్ దిప్లానాయక్, శ్రీని వాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్లలో ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిడతపల్లి శ్రీను, ఉపాధ్యక్షుడిగా నన్నెపంగ హరీష్, ప్రధాన కార్యదర్శిగా రాపోలు అబ్రహం, ప్రచార కార్యదర్శిగా వారాల సైదులు, అధికార ప్రతినిధిగా మాతంగి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చిట్యాల అబ్రహ్మాం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య, యడవెల్లి చంద్రయ్య, అశోక్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు సత్కారం

నడిగూడెం : కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మకు మంగళవారం నడిగూడెంలో దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దాసరి శ్రీను, కత్తి విజయ్, ఆదిమళ్ల సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.